క్లుప్తంగా

తలసేమియా బాధితులను ఆదుకోవాలి

భద్రాచలంటౌన్: రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకుందామని జిల్లా రెడ్‌క్రాస్ కన్వీనర్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం వారి ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుమారు 312 సార్లు రక్తం ఎక్కించిన క్రాంతి కిరణ్, 215 సార్లు రక్తం ఎక్కించిన ప్రవళ్యలకు పిల్లల వైద్యుడు రాజశేఖర్ రక్త పరీక్షలు చేసి రక్తం ఎక్కించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువకులు రక్తదానం చేశారు. వైద్యురాలు జయభారతి, వై.సూర్యనారాయణ, టి.సిద్దులు, శంకర్‌రావు, భాను ప్రసాద్, కామేశ్వరరావు, వెంకటరెడ్డి, రాజారెడ్డి, దేశప్ప, వెంకటాచారి, విజయ్, కొప్పుల మురళి, వెంకట్, గణేష్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

చర్ల: దుమ్ముగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా సాగింది. ఎంపీపీ రేసు లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు తాగునీటి సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వానాకాలం ఆరంభం అయ్యే నాటికి రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు దిగుమతి కాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సభ్యులు అధికారులను కోరారు. జూన్ నుంచి వర్షాలు ఆరంభం కానుండగా గ్రామాల్లో పారిశుద్ధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యురాలు సీతమ్మ, ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు

చర్లరూరల్: ఇటీవల లక్ష్మీకాలనీలో అనారోగ్యంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందడంతో.. డీఎంఅండ్‌హెచ్ఓ ఆదేశాల మేరకు లక్ష్మీ కాలనీ, డబుల్ బెడ్‌రూం ప్రాంతలలో వైద్య కొనసాగుతూనే ఉన్నాయి. అలాగే గుంపెనగూడెం గ్రామంలో కూడా జ్వరాలతో పాటు ఒళ్లు, కీళ్ల నొప్పులు అధికంగా ఉన్నాయని బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పరీక్షలు నిర్వహించిన కొయ్యూరు వైద్యాధికారి శ్రీధర్ వారికి కావలసిన మందులను పంపిణీ చేశారు.అంతేకాకుండా గుంపెనగూడెం ఇళ్లల్లో ఉన్న నీటి నిల్వలను తొలగించారు. వైద్యులు శిరీష, శ్యాం ప్రసాద్, సిబ్బంది వేణుగోపాలకృష్ణ, రాంప్రసాద్, లక్ష్మి, గీత, శిరీష, కనకదుర్గ, భారతి, ఆశా కర్యకర్తలు పాల్గొన్నారు.

పెదమిడిసిలేరులో..

సత్యనారాయణపురం పీహెచ్‌సీ పరిధిలోని పెదమిడిసిలేరు గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని ఎవ్వరికీ జ్వరాలు లేవని వైద్య సిబ్బంది తెలిపారు.

'కూటమి'ని గెలిపించండి

ములకలపల్లి: మతోన్మాద బీజేపీని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పార్టీ మండలస్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రజాసమ్యలను గాలికొదిలి, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసిందని ఆరోపించారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొక్కెరపాటి పుల్లయ్య, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు పొడియం వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరరావు, ఊకంటి రవికుమార్, రావూజా, వీరస్వామి, గొగ్గెల ఆదినారాయణ, కుంజా రామ్మూర్తి పాల్గొన్నారు.

బీజేపీ విస్తృత ప్రచారం

చర్లరూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్ విజయాన్ని కోరుతూ.. బుధవారం ఓబీసీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు బిట్రగుంట క్రాంతికుమార్ ఆధ్వర్యంలో చర్ల పట్టణంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చర్ల పట్టణంలోని అనేక వ్యాపార వర్గాల వద్దకు వెళ్లి సీతారాం నాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నక్కా కన్నారావు, సాధం లోకనాథం, రామచంద్రయ్య, పుగాకు పూర్ణచందు, ఆలం సమ్మయ్య, నల్లూరి ఉదయ్, ఎడవల్లి శేషగిరిరావు, గుమ్మల వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

అశ్వాపురం: మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన రైతులు ధాన్యం కొనుగోలులో సమస్యలను బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు విన్నవించారు. గత రెండు రోజులుగా లారీలు రాక ధాన్యం కాంటాలు పెట్టడం లేదని, తక్షణమే ధాన్యం కొనుగోలు చేసేలా అధికారులతో మాట్లాడాలని కోరారు. వారిలో మాజీ సర్పంచ్ కాకా అశోక్, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, రైతులు ఉన్నారు. స్పందించిన ఎమ్మెల్యే.. ఫోన్‌లో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలతో మాట్లాడి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, లారీలు వెంటనే వచ్చేలా చూడాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు.

సేవలు నామమాత్రమేనా..?

- మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య నిపుణుల కొరత
- మెరుగైన వైద్యానికి దూరప్రయాణం చేయాల్సిందే..
- 24 గంటల చికిత్సకు వేడుకోలు



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి

ఆటంకం లేకుండా సేవలు



మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజలకు ఎటువంటి ఆటంకమూ లేకుండా నిరంతరం వైద్యసేవలు అందిస్తున్నాం. ఆస్పత్రిలో శస్త్రచికిత్స నిపుణులు అందుబాటులోనే ఉన్నారు. ఎండల ప్రభావంతో ప్రజలు ఆస్పత్రికి రాలేకపోతున్నారు. రోజుకు సుమారు 200మంది ప్రజలు ఆస్పత్రికి వచ్చి వైద్యసేవలు పొందుతున్నారు. వైద్యనిపుణుల నియామకం చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోంది. ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం సైతం అందుబాటులో ఉంది.

– డాక్టర్ సునీల్, సూపరింటెండెంట్, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి

మణుగూరురూరల్: ఏజెన్సీ వాసులకు భరోసాగా నిలిచిన మణుగూరు ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రి.. నేడు నామమాత్రపు సేవలకే పరిమితమవుతోంది. మణుగూరు సబ్ డివిజన్‌లోని మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం మండలాల ప్రజలకు 24గంటల పాటు వైద్యం అందించాల్సి ఉండగా.. సరైన వైద్యనిపులు, వైద్యుల నియామకం లేకపోవడంతో ప్రాథమిక వైద్యం అందిస్తున్నట్లు తెలుస్తోంది. మెరుగైన వైద్యంతో పాటు అత్యవసర, శస్త్ర చికిత్సలకు ఇటీవల కాలంలో భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం వంటి పాంతాలకు రోగులు తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. గత రెండు, మూడు నెలలుగా సరైన శస్త్ర చికిత్స నిపుణులు, గైనకాలజిస్ట్ లేక.. ఆపరేషన్లకు భద్రాచలంకు తరలిస్తున్నారు. ఏ అనారోగ్య సమస్య వచ్చినా.. ఆపదొచ్చినా.. మెరుగైన వైద్యం అందిస్తూ ఏజెన్సీ ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వ ఆస్పత్రి.. నేడు సేవలకు గ్రహణం పట్టినట్లు దర్శనమిస్తుంది. మళ్లీ గతంలో మాదిరిగానే మణుగూరు ప్రాంత ప్రజలు మెరుగైన వైద్యం కోసం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రులపైన, సుదూర ప్రాంతాల్లోని పెద్ద, కార్పొరేట్ హాస్పిటల్స్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి వస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల ఫలితంగా ప్రతీ రోజు ఆస్పత్రిలో ఓపీ రోగుల సంఖ్య కూడా తగ్గినట్లు తెలుస్తోంది. వైద్యశాలలో అవసరమైన మేరకు వైద్య నిపుణలను, మరికొన్ని అధునాతన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చి, 24 గంటలూ వైద్య సేవలు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన


రెడ్యాలపాడులో ఉపాధిహామీ కూలీలతో కలిసి పని చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట: మండల పరిధిలో పలు గ్రామాల్లో బుధవారం సుడిగాలి పర్యటన చేసిన స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని మొండివర్రె గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హస్తం గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. సీతారాంపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కొట్టం వెంకటపతి, భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. రెడ్యాలపాడు, మంగాపురం గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో కలసి కాసేపు పనిచేశారు. బాలరాజుగూడెం, జగ్గారం, అంకంపాలెం, అర్లపెంట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక


మణుగూరురూరల్: ప్రభాకర్‌రావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, భవన నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇటీవల టీబీజీకేఎస్‌కు రాజీనామా చేసిన వూకంటి ప్రభాకర్ రావుతో పాటు సుమారు 40మంది బుధవారం ఖమ్మంలో మంత్రి పొంగులేటి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రం, ఎస్‌వీఎస్ఎన్ వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, శివాజీ, ఎస్.రామారావు, ఎంవీ శ్రీను, ఇంతియాజ్ పాషా, విద్యాసాగర్, ఏ.రవి, టీఎస్ ప్రసాద్, కేవీ రమణ, జె.లక్ష్మీనారాయణలు ఉండగా.. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ..

కరకగూడెం: పినపాక వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఖమ్మంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాగా బీఆర్ఎస్ పార్టీకి ఆయన కొంతకాలంగా దూరంగా ఉంటున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పినపాక మండలాధ్యక్షుడు రామనాథం, మండల నాయకులు లక్ష్మీరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక..

చండ్రుగొండ: బీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు శ్రీనివాసరావు బీజేపీలో చేరారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు సమక్షంలో 50 మంది కార్యకర్తలతో బుధవారం కొత్తగూడెంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ పార్టీలో చేరారు. వినోద్‌రావు, శ్రీనివాసరావుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుమార్ నాయక్, మోహన్‌నాయక్, రవి పాల్గొన్నారు.

హస్తం గుర్తుకు ఓటేయండి

బూర్గంపాడు: బూర్గంపాడు మండలంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలను, బూర్గంపాడు సంతలో ప్రజలను కలుసుకుని హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మందా నాగరాజు, భజన సతీష్ , బర్ల నాగమణి, చిప్పా రాజు, సాంబయ్య పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు పర్సా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థి రామసహాయం రాఘురాంరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు.


అన్నపురెడ్డిపల్లి: ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీసీ సంక్షేమ సంఘం మద్దతు..

అశ్వారావుపేటరూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాం రెడ్డికు బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు ప్రకటించారు. బుధవారం అశ్వారావుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి, నియోజకవర్గ అధ్యక్షులు లింగిశెట్టి వెంకటేశ్వరరావు, పేరం నాగబాబు, కాంగ్రెస్ యూత్ నాయకులు డి.నరేష్, బి.సాయి, సలీం, ఎం వెంకన్న, కె.శ్రీనివాసరావు, ఎస్.సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని ఊట్లపల్లి, నారంవారిగూడెం, నారంవారిగూడెం కాలనీ, అచ్యుతాపురం, ఆసుపాక, వినాయకపురం, నారాయణపురం, అశ్వారావుపేటలోని పలు బజార్లలో ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు జూపల్లి రమేష్ మాట్లాడారు. కార్యక్రమాల్లో నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, వెంకటరామారావు పాల్గొన్నారు.

బలరాంనాయక్ గెలుపునకు..

మణుగూరురూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ.. బుధవారం కాంగ్రెస్ నాయకులు పగిడేరు, రామానుజవరం, కూనవరం, విప్పలసింగారం తదితర గ్రామపంచాయతీల్లోని ఉపాధి హామీ పని ప్రదేశాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పగిడేరు మాజీ సర్పంచ్ తాటి భిక్షం, రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిశ సతీస్, నియోజకవర్గ యూత్ నాయకుడు ముల్కి నరేష్, కూనవరం ఎంపిటిసి గుడిపూడి కోటేశ్వర రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, ఎంపీపీ ముత్తినేని సుజాత అన్నారు. మండలంలో 24 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీజేఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి బాలలకు నైతిక వికాస శిబిరం

భద్రాచలంటౌన్: భద్రాచలం వికాసతరంగిణి ఆధ్వర్యంలో ప్రజ్ఞ విభాగం నిర్వహణలో బాలలకు నైతిక వికాస వేసవి శిబిరాన్ని ఈ నెల 10 నుంచి 31 వరకు భద్రాచలం శ్రీజీయర్ మఠంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీమతి కమలారాజశేఖర్, శ్రీమాన్ రఘు పుంగావాచార్యులు, శ్రీమాన్ చారుగుళ్ల శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేసవి శిబిరం పూర్తిగా ఉచితమని, పాఠశాల బాలలకు నైతిక, ఆధ్యాత్మిక విషయాల శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి రోజు సాయంత్రం 5 నుండి 6 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఆధ్యాత్మిక శ్లోకాలు, భారత భాగవత, రామాయణాల లోని నీతి కథలు చెప్తారని, పాల్గొనే విద్యార్థులు శ్రీజీయర్ మఠం వద్దకు నిర్ణీత సమయానికి హాజరు కావలని వెల్లడించారు.

రేగా వ్యాఖ్యలు సరికాదు

చర్ల: బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చర్లలో ముఖ్యమంత్రి రేంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. బుధవారం చర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆదరిస్తేనే రేగా ఈ స్థాయికి వచ్చాడని, కాంగ్రెస్ పార్టీ గురించి, ముఖ్యంగా ముఖ్యమంత్రి గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు చీమకుర్తి వీరభద్రం, గుండేపూడి సతీష్, చీమకుర్తి సాయిచరణ్, మాజీ ఉప సర్పంచ్ శిరిపురపు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

మణుగూరురూరల్: అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ, భవననిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. వెంటనే జిల్లా కలెక్టర్‌కు పంట నష్టాన్ని అంచనా వేసి ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలని చరవాణిలో ఆదేశించారు.

మంత్రి తుమ్మలకు వినతి

దమ్మపేట: ఆంధ్రప్రదేశ్‌లో కలపిన ఐదు మండలాలను తిరిగి తెలంగాణలో కలపాలని కోరుతూ.. రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు గుండాలకు చెందిన నాయకుడు బొమ్మెర శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. బుధవారం మండలంలోని గండుగులపల్లి నివాసంలో గుండాలకు చెందిన బొమ్మెర శ్రీనివాస్, కొంతమంది గిరిజనులతో కలసి మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. తుమ్మల సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, కేవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను ఓడించాలి

మణుగూరుటౌన్: బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్‌డీఏ శక్తులను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బుచ్చిరాములు, రామన్న, మడకం సతీష్, పాయం వీరభద్రం, గోవింద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బూర్గంపాడు: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పోలింగ్ కేంద్రాలను మండల అధికారులు బుధవారం పరిశీలించారు. తహసీల్దార్ ముజాహిద్, ఎంపీడీఓ జమలారెడ్డిలు సారపాకలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ ముత్తయ్య, గ్రామపంచాయతీ ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.


సారపాకలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు

మలేరియా స్క్రీనింగ్ పరీక్షలు


మణుగూరుటౌన్: రక్త నమూనాలను సేకరిస్తున్న సిబ్బంది

చర్లరూరల్: చర్ల మండలంలోని సత్యనారాయణపురం పీహెచ్‌సీ పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన కొర్కట్‌పాడు గ్రామంలో బుధవారం ముందస్తు మలేరియా పరీక్షలను నిర్వహించారు. సత్యనారాయణపురం వైద్యాధికారిని దివ్యనయన ఆధ్వర్యంలో మారుమూల ఏజెన్సీ అడవులల్లో పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ బాబూరావు, హెల్త్ అసిస్టెంట్లు వరప్రసాద్, వేణు, సుబ్బారావు, ఎంఎల్‌హెచ్‌పీలు సంధ్య, దీప్తి, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామమైన పెద్దిపల్లిలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మలేరియా స్క్రీనింగ్ నిర్వహించారు. గ్రామంలోని 102 మందికి ర్యాపిడ్ డయాగ్నోస్టిక్ టెస్ట్ చేయగా.. వీరిలో ఎవ్వరికి మలేరియా సోకలేదని ఏఎంఓ గొంది వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం వలస ఆదివాసీల రక్తనమూనాలను సేకరించారు. కార్యక్రమంలో ఎస్‌యూఓ లింగ్యా నాయక్, వైద్యసిబ్బంది పుష్పారాణి, రాంప్రసాద్, కనకదుర్గ, శైలజ, రాధ, రోజా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

మణుగూరురూరల్: ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు ప్రక్రియలో నెలకొనే సమస్యలను పరిష్కరించడంలో, అర్హత గల ఉద్యోగులకు పదోన్నతుల పాలసీలను అమలులో నియమ నిబంధనలు పాటించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. బుధవారం ఏరియా జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన పర్సనల్ విభాగ సంక్షేమ అధికారులు, పీఓఏలు, ఆయా విభాగాల మినిస్ట్రియల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం (పర్సనల్) మాట్లాడుతూ.. నిర్ణీత కాల వ్యవధిలో ఉద్యోగులకు సంబంధించిన లావాదేవీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించి విధులకు సక్రమంగా హాజరయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. డీవైపీఎం అవినాష్, సీనియర్ పీఓలు ఎస్.శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ మధు, గురుప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీజీఎం (పర్సనల్) రమేష్

కవిత విజయానికి ప్రచారం


బూర్గంపాడు: మోరంపల్లిబంజరలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

చర్లరూరల్: మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్‌యస్ అభ్యర్థి మాలోత్ కవిత విజయాన్ని కాంక్షిస్తూ.. బీఆర్‌యస్ శ్రేణులు బుధవారం మండలంలో ఇంటింటి ప్రచారం చేశారు. సీఆర్ కాలనీ, సాలె బజారు, కొడిపెగుంప్ప, రఘు థియేటర్ రోడ్డు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి మహబూబాబాద్ ఎంపీగా మాలోత్ కవితను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు, కార్యదర్శి పోలిన లంకరాజు, ఎంపీపీ గీద కోదండ రామయ్య, దొడ్డి తాతారావు, చింతా నాగబాబు, ఎస్డీ అజీజ్, ముమ్మినేని అరవింద్, ఇర్సవడ్ల రాము, కాకి అనిల్, పోలూరి సుజాత, కట్టు అమ్మాజీ, పాశిగంటి సంతోష్, కట్టం కన్నారావు, సృజన, సంపత్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ పంజా రాజు పాల్గొన్నారు.

బూర్గంపాడు: మోరంపల్లిబంజర, సారపాకలలో బుధవారం ఉపాధిహామీ కూలీలను కలిసి పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అమలుకు సాధ్యపడని హామీలు ఇచ్చారని విమర్శించారు. ప్రచారంలో పలువురు బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

కరకగూడెం: బీఆర్ఎస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి భూపాలపట్నం చెరువు వద్ద ఉపాధిహామీ కూలీలను బుధవారం కలిసి ఓట్లు అభ్యర్థించారు. పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ సీనియర్ నాయకులు ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి,బూర రమేష్, మాజీ సర్పంచ్ కోరం రజిని, యక్కంటి అంకిరెడ్డి, కంది సుధాకర్ రెడ్డి, వాగుబోయిన వసంత, చిన కాంతమ్మ, మడకం యశోద, మందారి సారమ్మ, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

నామాను ఎంపీగా గెలిపించండి

దమ్మపేట: బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు విస్తృతంగా ప్రచారం చేశారు. బుధవారం మండలంలోని మందలపల్లిలో ఉపాధి కూలీ పని వద్దకు వెళ్లి నామాను అధిక మెజార్టీతో గెలపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రావు జోగేశ్వరరావు, ధారా యుగంధర్, దేవరపల్లి అజయ్‌కుమార్, షేక్ బుడే, గారపాటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని ఎర్రగుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బోయిపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నామా నాగేశ్వరరావు గెలుపును ఆకాంక్షిస్తూ.. బుధవారం ఉపాధి కూలీ పని వద్దకు వెళ్లి ప్రచారం చేశారు.

చండ్రుగొండ: బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యరర్థి నామా నాగేశ్వరరావుకు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఆ పార్టీ నాయకురాలు వగ్గెల పూజ కోరారు. మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో బుధవారం ఉపాధి పనిప్రదేశం వద్దకు వెళ్లిన ఆమె.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కూలీలను ఆమె అభ్యర్థించారు. కార్యక్రమంలో జెట్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, దార వెంకటేశ్వరరావు, రామిశెట్టి సరళ, మెడా మోహన్‌రావు, సూరా వెంకటేశ్వర్లు, గాదె లింగయ్య, సత్తి నాగేశ్వరరావు, కళ్యాం వెంకటేశ్వర్లు, సయ్యద్ గఫార్ పాల్గొన్నారు.

ములకలపల్లి: బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కోరుతూ ఆపార్టీ ఆధ్వర్యంలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మండలపరిధిలోని తాళ్లపాయ, పొగళ్లపల్లి జీపీపరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, జెడ్పీటీసీ సున్నం నాగమణి ప్రచారం చేశారు. కొండ్రు ముత్యాలు చెరువు, రాజుపేట శివారు ఎర్రచెరువు వద్ద ఉపాధి కూలీలను కలసి, కేసీఆర్ సంక్షేమ పథకాలను వివరించారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. మాజీ సర్పంచ్ బైటి రాజేశ్, బైటి రాము, సూరం పుల్లారావు, పొక్కిలిరాజు, పూరేటి నర్సింహారావు, గూడపాటి సురేష్, గుండూరి అనిల్, పొక్కిలి డానియేల్ తదితరులు పాల్గొన్నారు.


దమ్మపేట: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా, తాటి

అశ్వారావుపేటరూరల్: ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండలంలోని మద్దికొండ, అచ్యుతాపురం, జమ్మిగూడెం, వినాయకపురం, వినాయకపురం కాలనీ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు మారుతీ లలిత, నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు, యూఎస్ ప్రకాశ్‌రావు, అంకత మల్లికార్జున్‌రావు, మాజీ సర్పంచ్ పొట్టా రాజు పాల్గొన్నారు.